విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 29, మార్చి 2023

పోలవరం ప్రాజెక్టు ఎత్తును అంగుళం తగ్గించినా మిలిటెంట్ ఉద్యమాలే...!

- 196 టిఎంసిల నీటి సామర్థ్యం ఉండాల్సిందే
- 55వేల కోట్లు ఖర్చు చేయాలని డిమాండ్
- సీపీఐ (ఎమ్ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : పోలవరం ప్రాజెక్టు ఎత్తును అంగుళం తగ్గించినా మిలిటెంట్ ఉద్యమాలకు వెనుకాడబోమని సీపీఐ (ఎంఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 156 అడుగుల ఎత్తుతో త్వరితగతిన నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరాయి. ఆపార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుతో జిల్లా కలెక్టరేట్ ఎదుట రెండవ రోజు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామక్రిష్ణ, గోపాల్,పద్మావతి, నారాయణ స్వామి,రమణ, రాజేష్ గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి, వీరభద్రస్వామి, మల్లికార్జున, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి, నగర సహాయ కార్యదర్శి అల్లీపిర, జిల్లా సమితి సభ్యురాలు జయలక్ష్మి, నగర కార్యవర్గ సభ్యులు సుందర్ రాజు, ప్రసాద్ గౌడ్, చాంద్‌బాష, గాదిలింగ, మున్నా, బిందెల నారాయణ స్వామి,శ్రీనివాసులు, రమేష్, రాజు, ప్రభాకర్ రిలే నిరాహారదీక్షల్లో ఉన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, పిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకుడు దాదా గాంధి, జిల్లా అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, ఎస్సి సెల్ రాష్ట్ర నాయకుడు శంకర్, న్యాయవాదులు అబ్దుల్‌రసూల్, మహమ్మద్ యూనిస్ తమ సంఘీభావాన్ని తెలిపారు. పెద్దన్న మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ను మినీ ప్రాజెక్టుగా కుదించెందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన వెంటనే ప్రాజెక్టు ఎత్తు అంగుళం కూడా తగ్గించమని అధికార పార్టీ నాయకులు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. అలాంటప్పుడు ఇటీవల విడుదల చేసిన బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్టుకు తగినన్ని నిధులు ఎందుకు కేటాయించ లేదని వైసీపీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 196 టిఎంసిలు ఉండేందుకు 156 అడుగుల ఎత్తు ఖచ్చితంగా నిర్మించాలని అందుకు కావలసిన నిధులు 55 వేల కోట్ల విడుదల చేయాల్సిందే నని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా ప్రాజెక్టు అతీగతీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాలకు సాగు అందించడమే కాకుండా 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే ప్రాజెక్టును సీఎం జగన్ నిర్లక్ష్యం చేస్తున్నాడని మండిపడ్డారు. 196 టిఎంసిల నీరు నిల్వ వుండాల్సిన ప్రాజెక్టులో కేవలం 92 టిఎంసిల నీరు నిల్వ ఉంచేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని ఇంతజరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికిచేమకుట్టినట్టైనా లేదని ఏకరువు పెట్టారు.పోలవరం ప్రాజెక్టు ఎపికి జీవనాడిగా 26జిల్లాలకు ఉపయోగపడుతుంద`న్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తే ఊరుకునేది లేదని గతంలో నిర్దేశించిన విధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పై చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచైనా సరే పోలవరం ప్రాజెక్టు నిధులు సాధించుకుంటామని సాగు త్రాగునీటి కోసంరానున్నరోజుల్లో మిలిటెంట్ఉద్యమాలకు వెనుకాడే ప్రసక్తే లేదని హెచ్చరిం చారు. సీపీఐ అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన కలం యోధుడు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి భావితరాలకు ఆదర్శమని పలువురు వ్యక్తులు కొనియాడారు.అనంతపురం ప్రెస్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మంగళవారం సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విఠె రంగారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. సంతాప సభలో వికే రంగారెడ్డి మాట్లాడుతూ జర్నలిజం కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన కలం యోధుడు దేవి రెడ్డి అని గుర్తు చేశారు. రాయలసీమ అభివృద్ధికి, నీటిపారుదల రంగంలో జరిగిన పురోగతిలో శ్రీనాథ్ రెడ్డి పాత్ర మరువలేనిదని చెప్పారు. రాయలసీమ సమస్యల పైన, పేదల కష్టాల పైన ఎన్నో వార్తలు ప్రచురించి పరిష్కారానికి తోడ్పాటు అందించిన వ్యక్తి అని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీనాథ్ రెడ్డి ఆశయాలను, ఆయన ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు ప్రెస్ అకాడమీ చైర్మన్ గా పాత్రికేయులకు మంచి చేయడానికి తనవంతు కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో మాట్లాడిన పలువురు వ్యక్తులు శ్రీనాథ్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని జర్నలిజంలో ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. సంతాప సభ లో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కో కన్వీనర్లు అయుబ్ బాషా, మంజునాథ, జిల్లా కమిటీ సభ్యులు కెపి కుమార్, ప్రదీప్ కుమార్ రెడ్డి, లోక రాజు, చౌడప్ప, చలపతి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రసూల్, ఐజేయు సభ్యులు ప్రభాకర్ నాయుడు, జర్నలిస్టులు వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, రామచంద్ర, సనప రామకృష్ణ, ఎల్. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - రాప్తాదు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ను సమన్వయంతో విజయ వంతం చేద్దామని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు కోరారు. ఈనెల 31వ తేదీన ఉదయం చెన్నేకొత్తపల్లికి పాద యాత్ర వస్తున్న సందర్భంగా టీడీపీ కార్యాలయంలో మంగళవారం నాయకు లు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పాదయాత్రలో ప్రజా సమస్యల ను తెలుసుకుంటూ యువత, కర్షకులు, రైతులు, బడుగు బలహీన వర్గాల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల్లో మమేకం కావడానికి పాదయాత్ర చేపట్టారన్నారు.ఈ పాదయాత్రతో వైసీపీకి వణుకు మొదలైందని...టీడీపీకి బలం కార్యకర్తలు,నాయకులేనన్నారు. రాప్తాదు మండలం నుండి 100వాహనాల్లో పాదయాత్రకు తరలివెళ్లి సంఘీభావం తెలుపుతామన్నారు. నాయకులు గజ్జల నారాయణస్వామి, మరూరు గోపాల్, గంగలకుంట రమణ, కిష్ట, వెంకటరాముడు, విశ్వనాథరెడ్డి, లక్ష్మన్న, రామకృష్ణ, సర్పంచులు సాకే తిరుపాలు, ఉజ్జినప్ప, మిడతల శీనయ్య, నరేష్, ఎంపీటీసీ రవి, స్వర్ణక్క యువ నాయకులు కొత్తపల్లి నారాయణస్వామి, సత్తి, సోషల్ మీడియా నరేష్, ఉజ్జినేశ్వర్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఈ నెలాఖరుతో రెన్యువల్ చేసిన అక్రిడిటేషన్ల గడువు ముగియనున్న నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే)జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్, కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఇవాళ కలెక్టరేట్ లో ఈ మేరకు కలెక్టరేట్ ఏవో విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. అక్రిడిటేషన్లను రెన్యువల్ చేయాల్సివస్తే 2021లో ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంజూరు చేసిన అన్నింటిని నిబంధనలు పక్కనపెట్టి బేషరతుగా రెన్యువల్ చేయాలని లేఖలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్‌ల మంజూరు కోసం వచ్చే కొత్త కమిటీలలో జర్నలిస్టు సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న, అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు మరింతగా కొనసాగించాలి

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్, మాజీ రాష్ట్ర గొర్రెల కార్పొరేషన్ చైర్మెన్, ఎం జె ఎఫ్ వై. నాగేశ్వరరావు యాదవ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాయల చెరువు లయన్స్ క్లబ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు, ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించి జిల్లా లోనే రాయల చెరువు క్లబ్ మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు.రాబోవు లయనిస్టిక్ సంవత్సరానికి డిస్టిక్ 316జేగవర్నర్ గా పోటీ చేస్తున్నానన్నారు. నాకు మీరు అందరూ కూడా ఓటు తో బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రవిప్రసాద్, సత్య నారాయణ, రంజిత్, సూరి, ఇస్మాయిల్,ప్రసాద్, లక్ష్మి నారాయణ శెట్టి, సూర్య నారాయణ తదతరులు పాల్గొన్నారు.

మండలంలో హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-గుంతకల్లు : పవిత్రమైన పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం ఆలయ ఈవో వెంకటేశ్వర రెడ్డి పర్యవేక్షణలో హుండీలు తెరచి లెక్కింపు చేశారు.అందులో రూ.43,10,744 /-లు, అన్నప్రసాదం వితరణ హుండీ ద్వారా రూ.52,260 /-లు నగదు, బంగారు-000-004 గ్రాములు -000 మిల్లీ గ్రాములు, వెండి-001 కేజీ -309 గ్రాములు - 000 వచ్చిందని తెలిపారు.(ఈ మొత్తము తేది.07.02.2023 నుండి తేది.27.03.2023 వరకు అనగా 49 రోజులకు గాను వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమములో ఆలయ దర్మకర్త సుగునమ్మ, దేవదాయ ధర్మాదాయశాఖ పర్యవేక్షకులు, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, కసాపురం బ్రాంచ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆర్.టి.సి. సేవాసమితి, వీరభద్ర సేవాసమితి సభ్యులు, బళ్ళారి వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నీళ్ల రామకృష్ణ ఎంపిక

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : విజయవాడలో సీపీఐ,దాసరి భవన్‌లో మంగళవారం కౌలు రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నూతన కౌలు రైతుల రాష్ట్ర ఆఫీస్ బేరర్ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అనంతపురం జిల్లా నుండి రాష్ట్ర ఆఫీసులో కౌలు రైతులు కార్యవర్గం నుంచి, నీళ్ళ రామకృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను శక్తివంతంగా నిర్వహిస్తానని, నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వానికి,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రయ్య, కె.వి ప్రసాద్‌కి కౌలు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాటమయ్య జమలయ్యకి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి. జగదీష్‌కి, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్‌కి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి నారాయణస్వామి, సి.మల్లికార్జున, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నప్పయాదవ కి,వీళ్ళందరూ నాకు బాధ్యత అప్పగించినందుకు వీరందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మలేరియా వ్యాధి పై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: గ్రామాల్లో మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం జిల్లా మలేరియా అధికారి ఓబులు, అదనపు మలేరియా అధికారి సత్యన్నాయణ మండలంలోని శ్రీధర్ గట్టా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, పై లేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, డ్రైడే ఫ్రైడే పరిసరాల పరిశుభ్రత పాటించేల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ రాజ, డాక్టర్ గీత భార్గవి, సూపర్వైజర్ రమేష్, పిహెచ్ఎన్ సుశీలమ్మ, హెచ్ఈ విజయభారథి, ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 52ను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - కూడేరు : బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం తగదని ఎస్ టి ఎస్ సి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఎస్సీ ఎస్టీ నాయకులు కూడేరు లోని తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే జీవో నెంబర్ 52ను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు శంకర్ నాయక్, తిరుపతయ్య, గంగానాయక్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక ఆవిష్కరణలతో దేశ ప్రగతి ఫలాలను అందించేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : సమాజంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లకు సాంకేతిక ఆవిష్కరణలతో దేశ ప్రగతి ఫలాలను అందించేందుకు కృషి చేయాలని ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్దన్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక మీద సదస్సును కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ..విద్యార్థులు నవ్యవి ష్కరణలు చేయడంతో పాటు పేటెంట్ హక్కులను, నిధులను సాధించాలన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. సదస్సులు వల్ల విద్యార్థుల తాము ఆశించిన విజ్ఞానాన్ని అందరికీ పంచుకోవడంతోపాటు ఆవిష్కరణలో ఎదురవుతున్న ఎన్నో సమస్యలకు కొత్త మార్గాలను అన్వేషించేందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. భవాని , మెకానికల్ విభాగ్యపతి కె. కళ్యాణి రాధ , కోఆర్డినేటర్ డా బి. ఓం ప్రకాష్, ఈ ఈ ఈ ఆచార్య యన్. విశాలి, కోఆర్డినేటర్ జె. శ్రీనివాసులు, డా యం. అంకారావు, ఈసీఈ విభాగ అధిపతి డి. విష్ణు వర్ధన్, కోఆర్డినేటర్ లలిత కుమారి, సిఎస్ ఈ కె. మాధవి, కోఆర్డినేటర్ కె.యఫ్. భారతి, బి.లలిత, కెమికల్ విభాగం బి.దిలీప్‌కుమార్, కోఆర్డినేటర్ యస్. శారద, యూని వర్సిటీ డైరెక్టర్లు, భోధన, భోధనేతర విద్యార్థులు పాల్గొన్నారు.

యువ నేతను సన్మానించిన వసికేరి మల్లికార్జున

విశాలాంధ్ర - ఉరవకొండ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోనల్ యూత్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికై మంగళవారం ఉరవకొండ కి వచ్చిన ప్రణయ్ రెడ్డిని పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ 15వ వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున యువ నేత ప్రణయ్ రెడ్డిని సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ప్రణయ్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, పేద ప్రజలకు సేవ చేసే అవకాశం భగవంతుడు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రణయ్ రెడ్డికి జోనల్ యువత విభాగం అధ్యక్షులుగా రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించడం పట్ల కూడా వైసీపీ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

అనారోగ్యునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -తాడిపత్రి : పట్టణంలోని కృష్ణాపురం ఒకటవ రోడ్లో నివశిస్తున్న రాఘవేంద్రకు మంగళవారము విజయమణి ఫౌండేషన్ అధ్యక్షుడు, బిజెపి నాయకుడు నిచ్చెన మెట్ల రాధాకృష్ణ 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నిచ్చెన మెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ పేదలకు అనారోగ్యపరంగా, విద్యాపరంగా సమస్యలు వస్తూ ఉంటాయి. వాటిని అధిగమించలేక పేద వారు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. అలాంటి వారి కష్టాలను తమ దృష్టికి వచ్చిన పేదలకు తమ వంతు సహాయంగా ఆర్థికంగా ఆదుకోవడానికి విజయమణి ఫౌండేషన్ స్థాపించామన్నారు. అందులో భాగంగానే కృష్ణా పురం ఒకటవ రోడ్డు నివాసికి 2021లో లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ జరిగింది. తమ వంతు సహాయంగా రాఘవేంద్ర కు వైద్య ఖర్చుల నిమిత్తం 10వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించాన్నారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ పాల్గొన్నారు.

నేడు ప్రతిఫల ఆదాయపు వనరుల బహిరంగ వేలం

విశాలాంధ్ర-యాడికి : ప్రతిఫలాదాయపు వనరుల బహిరంగ వేలం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేటి ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ ఈవో వెర్రి స్వామి పేర్కొన్నారు.బస్టాండు, దినసరి మార్కెట్టు, జంతువధశాల 1ఏప్రిల్ 2023 నుండి సంవత్సర కాలం పాటు నిర్వహణ హక్కుకై ఈ వేలం పాట జరుగుతుంద న్నారు. ఆసక్తిగల వ్యక్తులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉద్యోగులను అప్కోస్‌లో విలీనానికి కృషి

విశాలాంధ్ర - ఉరవకొండ : రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలె బి.సి. గురుకుల పాఠశాలలో పనిచేయుచున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును ప్రభుత్వం ఏర్పాటు చేసిన అప్కోస్ లోనికి విలీనము చేయడానికి ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి కృషి చేశారని, ఉద్యోగుల యొక్క సమస్యను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చేసినట్లుఉద్యోగుల సంఘ అధ్యక్షులు జి.వి. రమణ, కార్యదర్శి సి.హెచ్. శివకాంత్, ఇతర సభ్యులు హర్ష వ్యక్తం చేశారు.దాదాపు 1400మంది ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా ఈ యొక్క గురుకుల పాఠశాలలో వివిధ కాంట్రాక్ట్ ఏజెన్సీల క్రింద కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్నారని, వారికి సదరు ఏజెన్సీలు సకాలములో వేతనాలు చెల్లించడం లేదని ఎటువంటి ఇ.పి.యఫ్/ఇ.హెచ్.యస్ మొదలగు వంటి ప్రభుత్వ పథకాలు కూడా లభించడం లేదని, వారిని తక్షణమే ప్రభుత్వం ఏర్పాటు చేసిన అప్కోస్ (ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ఆఫ్ ఔట్‌సోర్స్ సర్వీసెస్) లోనికి విలీనము చేయాలనీ అనేక రోజులుగా పోరాటాలు నిర్వహిస్తున్నామని న్యాయమైన సమస్య ఎమ్మెల్సీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. మంగళవారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : పదవ తరగతి విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని బీసీ హాస్టల్ వార్డెన్ కుల్లాయి స్వామి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన బొమ్మనహాల్ లోని బీసీ హాస్టల్ లో పదవ తరగతి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ నిర్వహించారు. పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి బీసీ హాస్టల్లో కు తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తామని విద్యార్థులు పేర్కొన్నారు.

కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికపై హర్షం

విశాలాంధ్ర - కూడేరు : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్రఅధ్యక్షులుగా ఏ కాటమయ్య ని మంగళవారం విజయవాడలో జరిగిన కౌలు రైతుల సమావేశంలో ఎన్నుకోవడం జరిగినది. అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున జిల్లా ఉపాధ్యక్షులు బి గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్పలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని ఇలాంటి పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

వైసీపీ ఆసరా వారోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రంలో రామాలయం వద్ద బుధవారం ఉదయం 10గంటలకువైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు నిర్వహి స్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారని మండల కన్వీనర్ పట్టణ నగేష్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతంచేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పట్నం నగేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

జీబీవీలలో ప్రవేశం కోసం దరఖాస్తు స్వీకరణ

విశాలాంధ్ర - శెట్టూరు : కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలో 6,11, వ తరగతులు ప్రవేశం కోసం 7,8,9 తరగతులు మిగిలిన సీట్లు భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్ఓ లలితమ్మ ప్రకటన పేర్కొన్నారు. అనాథలు బడి బయట పిల్లలు బడి మానేసిన వారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 27 నుంచి ఏప్రిల్ 20వరకు వరకు ఆన్లైన్లో దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తామని ఎస్ఓ లలితమ్మ తెలియజేశారు.

కామ్రేడ్ రాకెట్ల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, దివంగత కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి మెమోరియల్ కప్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జెడ్పి చైర్ పర్సన్ గిరిజమ్మ, పార్టీ యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు వై. ప్రణయ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి గత నాలుగేళ్లుగా నియోజకవర్గ స్థాయిలో కామ్రేడ్ నారాయణరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నీ నిర్వహించడం హర్షనియమన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రికెట్ ఆడి టోర్నీని వారు ప్రారంభించారు. మొదటి బంతిని ప్రణయ్ రెడ్డి బౌలింగ్ చేయగా గిరిజమ్మ బ్యాటింగ్ చేశారు. నియోజకవర్గంలోని వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టోర్నమెంట్ నిర్వాహకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమావేశం

విశాలాంధ్ర - యాడికి : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అలెగ్జాండర్ మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ రేషన్ తప్పని సరిగా అందజేయాలని, తూకాల్లో మోసం చేస్తే సంబంధిత డీలర్లపై చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి సూర్యనారాయణ,డీలర్లు వల్లూరు వెంకట నాయుడు, అవుకు నాగరాజు, రామ్మోహన్, రామచంద్ర, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 29, మార్చి 2023

కేంద్ర ప్రభుత్వం ఏపీ పై చిన్నచూపు చూస్తోంది

▶పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడం సరి కాదు
▶సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పై చిన్న చూపు చూస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ముందు పోలవరం ప్రాజెక్టుపై రెండవ రోజు సామూహిక దీక్షలు చేశారు. ఈ దీక్ష కార్యక్రమానికి సిపిఐ కార్యవర్గ సభ్యులు బయన్న అధ్యక్షత వహించగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ గారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించకుండా 45.72 మీటర్ల ఎత్తులో పూర్తిస్థాయిలో నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం 41.15 మీటర్లు ఎత్తు వరకేనట్టు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి ప్రహల్లాద సింగ్ పటేల్ పార్లమెంట్లో చేసిన ప్రకటనను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం కుట్రను సిపిఐ రాష్ట్ర సమితి ఖండిస్తున్నదన్నారు. 45.72 మీటర్లు ఎత్తులోనే ప్రాజెక్టు నిర్మాణం చేయాలని, నిర్వాసితులకు అవసరమైన పునరావాసం, పరిహారం చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం పోలవరం మొదటి దశ మలిదశ అనే మెలిక పెట్టకుండా ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. తక్షణం ముఖ్యమంత్రి చొరవ తీసుకొని అఖిలపక్ష సమావేశం వెంటనే నిర్వహించాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు అంజి, గంగాధర్,శ్రీరాములు, మధు, కుల్లాయప్ప, రాజేంద్ర, కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జయలక్ష్మి ,ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్, సహాయ కార్యదర్శి పోతలయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, కాటమయ్య,సిపిఐ నాయకులు కృష్ణ, ఇస్మాయిల్, పక్రుద్దీన్, రామకృష్ణ ,రవి, రమణ, ఎఐటీయుసి నాయకులు మారుతి రెడ్డి, గంగాధర్, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, మహిళా సంఘం నాయకురాలు లక్ష్మి ,లలిత, రమాదేవి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఒక చోట నివాసం మరో చోట

విశాలాంధ్ర-కదిరి: కదిరి తాలూకా పరిధిలో కస్తూరి బా గాంధీ విద్యాలయాల ఎస్ ఓ (స్పెషల్ ఆఫీసర్)లు ఉద్యోగం ఒక చోట నివాసం మరో చోట సాగిస్తున్నారు. ఎక్కడ విద్యా లయాలు ఉంటే అక్కడే ఉండాలన్న నిబంధనలు క్షేత్ర స్థాయిలో చేజారుతున్నాయి. నియోజకవర్గంలో చాలా మంది ఎస్ఓ లు తాలూకా కేంద్రంలో నివాసం ఉంటూ దాదాపు 30 నుండి 40కిమీ దూరంలో ఉన్న విద్యాలయాలను ఇష్టానుసారంగా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఫేషి యల్ యాప్ ఉన్నప్పటికి లొకేషన్ (నెట్వర్క్)సమస్య ఉండడంతో ఎస్ఓ లకు బాగా కలిసి వస్తుందన్న విమర్శలు లేకపోలేదు. కొందరు ఎస్ ఓ లు ఒక పూట వెళ్లి మరో పూట దుమ్మా కొట్టడం షరా మామూలైందని చెప్పవచ్చు. మరి కొందరు విద్యా లయాల్లో పని చేస్తున్న సిబ్బందికి బాధ్యతలు అప్పగించి మమ అనిపిస్తున్నరన్నా విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కదిరి తాలూకా పరిధిలోని తలుపుల 36, కదిరి 33, గాండ్లపెంట 38, నల్ల చెరువు 40, తనకల్లు 37మంది విద్యార్థులు ఏప్రిల్లో జరిగే ఎస్ఎస్ సి పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారు. కొన్ని విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు మనస్పర్ధలతో గ్రూపులుగా మారి విద్యార్థుల భద్రత గాలిలో దీపంలా మారిందని చెప్పవచ్చు. పర్యవేక్షణ కరువాయే.. కస్తూర్బా విద్యాలయాల పర్యవేక్షణను ఉన్నతాధికారులు మరిచారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వల్లం రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యాలయాను తనిఖీలు చేసి లోటు పాట్లను చక్కదిద్దాల్సిన ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని చెప్పారు.పదవ తరగతి పరీక్షలు పట్టుమని పది రోజులు కూడా లేక పోవడం ఉదయం రాత్రులందు స్టడీ అవర్స్ ను దాదాపుగా పట్టించు కోలేదన్న విమర్శించారు. విద్యాలయాలలో మరుగుదొడ్లు స్నానపు గదులు ఫ్యాన్లు లైట్లు కూడా లేని సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని, ఎస్ ఓ లు కాసులకు కక్కుర్తి పడి మెనూ కుదించి విద్యార్థుల పొట్ట కొడుతున్నారని, అధికారులు ముడుపులు తీసుకోని మిన్నకుండి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అలవరించుకొండి

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: ప్రతి ఒక్కవిద్యార్థి క్రమశిక్షణ తో కూడిన విద్యను అలవరించుకోవాలని ఎంపీపీ రమణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోనీ కస్తూరిబాయ్ పాఠశాలలో మంగళవారం పదవతరగతి విద్యార్థినిలుకు పుట్టపర్తి సత్యసాయిట్రస్ట్ ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్లు, పెన్ను, బాబా చిత్ర పటం, విభూది పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగాఎంపీపీ విచ్చేసి విద్యార్థులు అందించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లితండ్రులు, గురువులపట్ల మర్యాద పూర్వకంగా మెలగాలని, రాబోవు పరీక్షలలో ఆందోళనవిడితే అద్భుతాలు మిసొంతంఅని, పరీక్షలుపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. యస్.ఓశిరీష,వైస్ఎంపీపీ నారాయణస్వామి, సత్యసాయి రాష్ట్రగ్రామ కో ఆర్డినేటర్ విశ్వనాథ్ రెడ్డి, సాయిభక్తులు గంగాధర్ గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: డ్వాక్రా మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బ్రాహ్మణ వీధిలోని 13వ వార్డులో డ్వాక్రా మహిళలకు వైఎస్ జగన్ ఆసరాలో భాగంగా డ్వాక్రా మహిళలకు సంబంధించిన రుణమాఫీ మూడవ సంవత్సరం ఆసరా కార్యక్రమం సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల మాట్లాడుతూ నేడు మహిళల అభివృద్ధికి అండగా ఉంటూ వారి అభివృద్ధిని బాటలో నడిపింది కే ముఖ్యమంత్రి కృషి అనన్యనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తీర్థాల స్వర్ణలత, కౌన్సిల్ సభ్యురాలు షమీం, వార్డు ఇంచార్జ్ తీర్థాల వెంకటరమణ, సీఈవో ప్రసన్న ,సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి నాగరత్న, ఆర్పి పద్మ, సమైక్య లీడర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా 21వ వార్డు ఎస్బిఐ కాలనీలో మూడవ విడత డ్వాక్రా గ్రూప్ మహిళా సభ్యులు వైయస్సార్ ఆసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. వార్డ్ కౌన్సిలర్ కత్తే ఆదిలక్ష్మి వార్డ్ ఇన్చార్జ్ కత్తే పెద్దన్న ,డ్వాక్రా గ్రూప్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆర్పి ఉమాదేవి, సిఓలు కలిసి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకమును నిర్వహించారు.

విద్యార్థులకు పెన్నులు, అట్టల పంపిణీ

విశాలాంధ్ర-కదిరి: హీరో రామ్చరణ్ పుట్టిన సందర్భంగా కదిరి మండలం కొండమనాయిని పాళ్యం ప్రభుత్వ పాఠశాల నందు 10 వ తరగతి చదువు తున్న విద్యార్థులకు పెన్నులు అట్టలను రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షు లు మనోహర్ ఆదర్యంలో పంపిణీ చేశారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాయా లని ఉత్తమమైన ర్యాంకులు సాధించి చదువు నేర్పిన గురువులు, పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. మెగా అభిమా నులు మనోహర్, సుధాకర్, మన టీమ్ సభ్యులు హరీష్ వాల్మీకి,రాజేంద్ర, హరిబాబు,ఆకుల హరి ప్రసాద్, శెట్టిబాబు తదితర మెగా అభిమానులు పాల్గొన్నారు.

మార్కెట్ వేలం పాటలు

విశాలాంధ్ర-గోరంట్ల : 2024 ఏడాదికి సంబంధించి గ్రామపంచాయతీ కి సంబంధించిన జె ఆర్ వై రూములు, వారపు కూరగాయల మార్కెట్, స్టాండ్ ఫీజు,సంత మార్కెట్ రూముల కు సంభందించి ఈ నెల 31 వ తేదీన శు క్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో 12 గంటలకు గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ తెలిపారు,అలాగే జే ఆర్ వై రూములకు సంబంధించి వేలంలో పాల్గొనవారు 50 వేల డిపాజిట్, రెండు లక్షల ఆస్తి విలువ సర్టిఫికెట్, ఆస్తి విలువ సర్టిఫికెట్ లేకపోతే లక్ష రూపాయల డిడి, సొంత మార్కెట్ రూములకు సంబంధించి డిపాజిట్ 5000 వేలు, ఆస్తి విలువ సర్టిఫికెట్ లక్ష రూపాయలు,లేదా 10 వేల బ్యాంక్ డిపాజిట్ డిడి, వారపు కూరగాయల మార్కెట్ కు సంబంధించి ఆరు లక్షల నగదు డిపాజిట్ తో పాటు, ఆరు లక్షల ఆస్తి విలువ సర్టిఫికెట్,లేదా లక్ష రూపాయల నగదు డిపాజిట్ డిడి,స్టాండ్ ఫీజు కు సంభందించి 3 లక్షల డిపాజిట్,లేదా 3 లక్షల ఆస్తి విలువ సర్టిఫికెట్ లేదా లక్ష రూపాయల డిడి లను చెల్లించి,వేలం పాటల్లో పాల్గొనాలని కోరారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 2023-24 సంవత్సరముకు గాను మార్కెట్లో గదులు వీటికి వేలంపాటలు 29వ తేదీ, 31 వ తేదీ ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధా, పంచాయతీ కార్యదర్శి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటదారులు డిడి రూపంలోనే పంచాయతీ కార్యాలయంలో అందజేయాలన్నారు. రూములు పాడిన వారు రెండు రోజుల లోపల సంవత్సరము డబ్బులు ముందుగా చెల్లించాలన్నారు.

పన్నుపై వడ్డీ మాఫీ మూడు రోజులు మాత్రమే

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని ప్రజలందరూ పురపాలక సంఘమునకు బకాయి ఉన్న ఆస్తి కాళీ జాగా పన్నులకు వడ్డీ మాఫీ కేవలం మూడు రోజులు మాత్రమే సమయం ఉందని అనగా ఈనెల 31వ తేదీ లోపు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మంగళవారం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న పాత బకాయిలు పన్నుపై విధించిన వడ్డీని ఏక మొత్తంగా మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వడ్డీ మాఫీ పొందాల నుకునేవారు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరముతో సహా ఒకేసారి ఏక మొత్తంగా ఈనెల 31వ తేదీ చెల్లించినట్లయితే వడ్డీ మినహాయింపు తప్పక వర్తిస్తుందని తెలిపారు. కావున ఆస్తి పన్ను చెల్లింపు దారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తాము చెల్లించే పనులను ఆన్లైన్ ద్వారా గాని, నెట్ బ్యాంకింగ్ ద్వారా కానీ, క్రెడిట్ కార్డుల ద్వారా గాని, యూపీఐ ద్వారా గాని, మున్సిపల్ కార్యాలయము నందు గాని పార్థసారథి నగర్ సచివాలయం-2 నందు గాని, ఎల్సి సర్కిల్ నందు గల సచివాలయం, గీతా నగర్ సచివాలయంలో చెల్లించవచ్చునని తెలిపారు. పై విధంగా పన్ను చెల్లింపుదారులు త్వరపడి మీ బకాయిల మొత్తాన్ని వెంటనే చెల్లించి, వడ్డీ మాఫీ లబ్ది పొందాలని తెలిపారు. ఈనెల 27వ తేదీ వరకు ఆస్తి పన్ను 9 కోట్ల 6 లక్ష్యాలకు గాను ఏడు కోట్ల పదహారు లక్షలు వసూలు కాగా 1 కోటి 90 లక్షలు బకాయి ఉన్నదని 79.03 శాతము కాగా, నీటి పన్ను ఎనిమిది కోట్ల 60 లక్షలు ఉండగా 4 కోట్ల 86 లక్షలు వసూలు కాగా బకాయి 3 కోట్ల 74 లక్షలు బకాయి ఉండగా 56.51 శాతం నమోదయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్వో ఆనంద్ పాల్గొన్నారు.

రీ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.హెచ్. చేతన్ సర్వే అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని రీ సర్వే పనుల పురోగతిపై పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తిక్, సర్వే శాఖ ఏడి రామకృష్ణ లతో కలసి జిల్లాలోని తాహసిల్దారులు, డివిజనల్ స్థాయి సర్వే అధికారులు, గ్రామ సర్వేయర్లు, డిప్యూటీ తాహసిల్దారులు, వీఆర్వోలు, సర్వే ఇన్స్పెక్టర్లతో సమీక్షించారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని గడువులోగా రీసర్వే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ పరిధిలోని గోరంట్ల మండలం గుమ్మయ్య గారిపల్లి విడిది కేంద్రం నుండి 53వ రోజు యువగళం పాదయాత్ర నారా లోకేష్ బాబుతో కలసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ఇన్చార్జ్ బీకే పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఇన్చార్జీలు ఉమామహేశ్వర్ నాయుడు, బిటి నాయుడు, అమర్నాథ్ రెడ్డి, మారుతి చౌదరి ఇతర నాయకులు పాల్గొన్నరు. అలాగే తెలుగు దేశం పార్టీ రాష్ట కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పాల్గొని నారా లోకేష్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రకు విచ్చేసిన వారికి వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, అల్పాహారము భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర - అగళి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం పాలసముద్రం గేటునందు చేపట్టే యాదవ కులస్తుల ముఖాముఖి కార్యక్రమానికి మండలం లోని యాదవ కులస్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండల జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కెంచప్ప యాదవ్ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ఆవరణంలోని ఎన్ టీ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదవ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని నారా లోకేష్ కు విన్నవిస్తున్నట్లు కెంచప్ప యాదవ్ తెలిపారు.

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందేపల్లి మండలంలోకి మంగళవారం యువ నాయకుడు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రవేశించింది. యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి యొక్క ప్రగతికి తెలుగుదేశం పార్టీ చేయవలసిన అంశాలు తదితర అంశాలను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సవిత, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మరియు అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా ఇంచార్జ్ బీటీ నాయుడు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రలో పాల్గొంటున్నవారికి మంచినీరు, మజ్జిగ, భోజన వసతి తదితర వసతులను స్థానిక నియోజకవర్గ నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

నారా లోకేష్ పాదయాత్ర కాదు... నవ్వుల యాత్ర

▶అభివృద్ధి జరిగింది వైసిపి ప్రభుత్వం లోనే
▶వర్గపోరుతో టిడిపి హయాంలో ఆగిన గోరంట్ల అభివృద్ధి
▶ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేస్తే నాలుక కోస్తాం

విశాలాంధ్ర - గోరంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో చేస్తున్న పాదయాత్ర నవ్వుల యాత్ర అని కేవలం పత్రికలలో ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకోవడానికి ఇతర ప్రాంతాల నుండి కిరాయిలకు మనుషులను పిలిపించుకొని పార్టీ జెండాలు వేసి టీడీపీ నాయకులుగా చిత్రీకరిస్తూ పాదయాత్ర కొనసాగించడం హస్యా స్పదంగా ఉందని గోరంట్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు రఘురాంరెడ్డి, శివశంకర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, సర్పంచ్ అశ్వర్థరెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, పీవీ శివారెడ్డి,మిక్సర్ కృష్ణారెడ్డి,వీర నారాయణ రెడ్డి,సమర సింహా రెడ్డి,గంగాధర్, సత్య నారాయణ,అతావుల్లా,నాగభూషణం రెడ్డి,మల్లికార్జున రెడ్డి,సుధాకర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,జయ రామిరెడ్డి,రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణమునందు మంగళవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ మరియు స్థానిక నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని వారి కార్యాలయం నందు ఏర్పాటుచేసి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ యవగలం పాదయాత్రలో సోమవారం నారా లోకేష్ ,స్థానిక నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆడ మగ కాని జాతికి చెందిన వాడు నారా లోకేష్, స్థానిక పరిస్థితుల్లో తెలియకుండా పక్కన వాళ్ళు ఇచ్చిన స్క్రిప్ట్ ను చదివిన లోకేష్ తన పక్కనే డీజిల్ దొంగ, ఇసుక దొంగలు మధ్యము దొంగలను పెట్టుకొని తమపై విమర్శలు చేయడం లోకేష్ బాబు రాజకీయ పరిజ్ఞానంపై అనుమానం వస్తుంది. నాపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఏ శిక్షకైనా నేను సిద్ధం, జగన్ ఓ కనుసైగా చేస్తే జిల్లా దాటే అంతవరకు బట్టలు ఊడదీసి కొడుతాం, నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిపై ఏ సమయంలో నైనా చర్చకు సిద్ధం, దమ్ముంటే, మగాడివైతే బహిరంగకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, అగ్ని చైర్మన్ కొండలరాయుడు, వైస్ చైర్మన్ వైశాలి జయశంకర్ రెడ్డి, కన్వీనర్ బాబు, పట్టణ కన్వీనర్ నరసింహులు, శ్రీనివాసులు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఏడీసీసీ బ్యాంకులో గల అధికారులు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ లిఖిత తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని గో ట్లూరు ఏడీసీసీ బ్యాంకును వారు తనిఖీ చేశారు. అనంతరం బ్యాంకు ప్రగతి వివరాలను మేనేజర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. క్రాఫ్ట్ రెన్యువల్ జరుగు తీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులో డిపాజిట్లు రెన్యువల్స్ ను మరింత వేగవంతం చేయాలని ప్రస్తుతం రైతుల యొక్క రుణాలు గాని, రికవరీలు 50 శాతం మాత్రమే రావడం జరిగిందని, నూరు శాతం వచ్చేలా బ్యాంకు అధికారులు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. మార్చి 31వ తేదీ లోపు రికవరీ, రెన్యువల్సును పూర్తి చేయాల్సిన బాధ్యత బ్యాంకు వారిదేనని వారు ఆదేశించారు. అనంతరం బ్యాంకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి కొంతమంది రైతులతో బ్యాంకు సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని వారు నేరుగా అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏమైనా బ్యాంకు సమస్యలు ఉన్నాయెడల, నేరుగా బ్యాంకు మేనేజర్ ను సంప్రదించి పరిష్కరించుకోవాల్సిందిగా వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సురేఖ రాణి, మేనేజర్ నాగార్జున, సూపర్వైజర్లు రహమతుల్లా, నాగవేణి, సొసైటీ సీఈవోలు.. నారాయణస్వామి, దామోదర్, శ్రీధర్, పృధ్వి, నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

వైయస్ఆర్ ఆసరా మూడో విడత

విశాలాంధ్ర - అగళి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మహిళలదేనని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం వైయస్ఆర్ ఆసరా పథకం కింద మూడో విడత చెక్కు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి 584 సంఘాలోని 5 995 మంది మహిళా సభ్యులకు మూడో విడతగా 3,74,88,763 రూపాయలు ప్రభుత్వం జామచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వక్కలిగా కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ నలిని, ఎంపీడీవో నరేంద్రకుమార్, తహసీల్దార్ జిలాని, ఏపీఎం సురేష, ఎంపీపీ రేణుక కామరాజు, మండల కన్వీనర్ మహేంద్ర, మండల కోఆప్షన్ సభ్యులు నాసిర్ సాబ్, బీసీ సెల్ నాయకుడు లింగరాజు, ఎంపీటీసీ సభ్యులు విమల సదానంద, ఆరాధ్య జయమ్మా, సురేష్, మంజుల సతీస్, లింగమ్మ బసవరాజు, సర్పంచులు లక్ష్మమ్మ, హనుమంతరాయప్ప, రంగప్ప, కృష్ణప్ప, రామకృష్ణప్ప, వెంకటస్వామి, నటరాజ్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-లేపాక్షి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారికి భరోసాగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి దినదినాభివృద్ధి వైపు మహిళలను నడిపిస్తున్న ప్రభుత్వాన్ని ఆశ్రయిదించాలని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం లేపాక్షి లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో వైయస్సార్ ఆసరా మూడవ విడత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడవ విడతలో 660 సంఘాలకు గాను 6619 మంది సభ్యులకు 4.11 కోట్లు చెక్కు పంపిణీ చేశారు. ఎంపీడీవో నరసింహనాయుడు, ఏరియా కోఆర్డినేటర్ రామిరెడ్డి, ఏటీఎం జై చంద్ర, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు అండగా ఉంటాను

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని పట్టు చీరల వ్యాపారస్తులకు జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం "సేవ్ -ధర్మవరం"అనే కార్యక్రమంలో భాగంగా 15వ వార్డు నేసే పేటలో వారు నిర్వహించారు. అనంతరం పట్టుచీరల వ్యాపారస్తుల అంగళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టు చీరల వ్యాపారస్తుల యొక్క సమస్యల పరిష్కారానికి తనవంతుగా తాను కృషిచేసి పట్టు చీరల వ్యాపారాన్ని కాపాడుకుందాం అని వారికి హామీ ఇచ్చారు. ప్రతి షాపుకు వెళ్లి సమస్యలు ఎదుర్కొంటున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-చిలుమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్వో మంజువాణి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలో, కాన్పుల గదులను, కాన్పులకు విచ్చేసిన మహిళలను పరిశీలించారు. వైద్యశాల సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ల్యాబ్, స్టోర్, ఓపిల, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, తేజస్విని భాయ్, పిహెచ్ఎన్ లీలావతి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ నిర్వహించిన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ శాఖ ఆదేశాల మేరకు గో ట్లూరు గ్రామంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్. విద్యార్థులు ప్రత్యేక క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ ప్రత్యేక క్యాంపు కోఆర్డినేటర్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రోడ్లు, ప్రభుత్వ పాఠశాల, సచివాలయం, వైయస్సార్ రైతు భరోసా, దేవాలయ ప్రాంగణంలోని పరిసరాలను శుభ్రం చేసి, ప్లాస్టిక్తో పాటు ఇతర వ్యర్థ పదార్థాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. అధ్యాపకులు కిరణ్కుమార్, రామ్మోహన్ రెడ్డి, ఆనందు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ చార్యుల జయంతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుగొండ పట్టణము నందు ఉన్న పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు వారి విగ్రహం దగ్గర మంగళవారం 109 వ జయంతి సందర్భంగా పెనుకొండలో జూనియర్ కాలేజీ ముందర ప్రతిష్టాపన చేసిన వారి విగ్రహానికి పూలమాలలతో అలంకరించి వారి జయంతిని రవిశంకర్ గురూజీ మరియు శ్రీనివాసులు మాజీ సర్పంచ్ ,జాబిలి చాంద్ బాషా ఆధ్వర్యంలో జరుగింది. పెనుకొండ పుర వాస్తవ్యులు సుధాకర్ గుప్త, నారాయణ స్వామీ, ప్రగతి శీన,జాన్ ప్రియనాథ్ తదితర సాహితీ వేత్తలు పాల్గొని ఆ మహనీయుని స్మరించుకుని నివాళి అర్పించారు.

ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రామ్ నగర్ లో గల కోదండ రామస్వామి దేవాలయంలో ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు సీతారాముల కళ్యాణ మహోత్సవ కుంబాభిషేకం వేడుకలు, అత్యంత వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు మంగళ వారం మండల ఆరాధన అగ్ని ప్రార్థన పూర్వక మాస్కాండ, సహిత మహా ప్రాయశ్చిత్త హెరామాలు, అభిషేకాలు అర్చకులు ఆలూరు నరసింహ శాస్త్రి, ప్రసాద్ శర్మ ,మునిపల్లి భరత సింహ శర్మ ల మధ్య వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. అనంతరం ఈనెల 30వ తేదీ సీతారాముల కళ్యాణ మహోత్సవం రోజున ఆలయ కమిటీ వారు ఇత్తడితో తయారుచేసిన 60 కేజీల బరువు గల (విలువ దాదాపు ఒక లక్ష 50 వేల రూపాయలు)గుడి కలశమును కూడా ప్రతిష్టించనున్నట్లు వారు తెలిపారు. ఆలయం వెలుపల, బయట వివిధ పూలమాలలతో, విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం

విశాలాంధ్ర-తలుపుల: మండలం పరిధిలో ఉన్న పెద్దన్నవారిపల్లె నందు నూతనంగా నిర్మిస్తున్న నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి రూ.లక్ష రూపాయలు విరాళంను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఆలయ నిర్మాణానికి సహకరించి నందుకు గాను గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తలుపుల మండలం పరిధిలో ఉన్న పొలతల వాండ్లపల్లి పంచాయతీలో ఉన్న తురకవాళ్లపల్లి గ్రామానికి చెందిన మసీదుకు మైక్ సెట్ ను సర్పంచ్ పెదనాయుడు ద్వారా మసీదు పెద్దలకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారీగా పెరిగిన పంచాయతీ ఆదాయం

వారపు సంతను దక్కించుకున్న కొత్తపల్లి శ్రీరాములు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రములో ప్రతి గురువారం నిర్వహించే వారపు సంత వేలంతో పంచాయతీకి భారీగా పెరిగింది. మంగళవారం ఉదయాన్నే గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి అధ్యక్షతన పంచాయతీ వారపు సంతకు వేలం పాట నిర్వహించారు. వేలం పాటకు 25 మంది రూ. 3లక్షల చొప్పున డిపాజిట్ చేసారు. గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీరాములు రూ. 25లక్షల 10వేలకు వేలం పాట దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇదే గ్రామానికి చెందిన రామస్వామి నాయక్ రూ. 18,48,500 కు వారపు సంతను దక్కించుకున్నారు. దీంతో ఈ సంవత్సరం పంచాయతీకి రూ. 6 లక్షల 61 వేల 500ఆదాయం పెరిగింది. అదేవిధంగా రోజు వారి వసూళ్ల సంత అనివార్యకారణాలవల్ల వాయిదాపడింది. వేలం పాటలో ఈఓఆర్డి నాగరాజురవ్, ఉపసర్పంచ్ వేణు గోపాల్, పంచాయతీ కార్యదర్శి నాగముని, సీనియర్ అసిస్టెంట్ జయరాం తదితరులు పాల్గొన్నారు.